జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 240 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

## గణేష్ నిమజ్జనాలు ప్రశాంత వాతవరణంలో

# జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టేక్రియాల్ చెరువులో జరుగుతున్నా గణేష్ నిమజ్జన తిరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు వద్ద నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను, భద్రతా చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని టేక్రియాల్ చెరువులో సుమారు 700కు పైగా గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే అవకాశం ఉన్నందున, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చెరువు వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అనుమతి లేని వ్యక్తులు చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసేందుకు అవసరమైన పెద్ద క్రేన్లను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చెరువు వద్ద వాటర్‌ప్రూఫ్ షామియానా ఏర్పాటు చేసి, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుంటూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ వైర్లు గణేష్ విగ్రహాలకు - మిగతా2లో

# ఇంధన పొదుపే భవిష్యత్తుకు పునాది



ఇంధన పొదుపుపై విద్యార్థుల సృజనాత్మక సందేశం

సత్యశోధక్ పాఠశాలలో ఇంధన సంరక్షణపై చిత్రలేఖన పోటీ

## అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

వారంలో పనులు ప్రారంభించకుంటే అధికారుల కార్యాలయాల ముట్టడి

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి



### వొన్నాజీపేట్ అటవీ ప్రాంతంలో

## ఫారెస్ట్ అధికారుల తనిఖీలు



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్)సెప్టెంబర్ 24:**

ఇందల్వాయి మండల కేంద్రంలోని వొన్నాజీపేట్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో అటవీ భూముల ఆక్రమణలు, అడవి జంతువుల వేటకు సంబంధించిన సమాచారం అందడంతో ఫారెస్ట్ అధికారి రవి మోహన్ భట్ గురువారం సిబ్బందితో కలిసి అడవిలో విస్తృతంగా సంచరిస్తూ తనిఖీలు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా సంచరిస్తున్నట్లు, అడవి జంతువులపై కన్నేసినట్లు - మిగతా2లో



### సెలైన్ ఎక్కించుకుంటూనే

# రోగులకు వైద్యం!

అనారోగ్యంతో ఉన్నా వృత్తి ధర్మం కోసం విధులకు హాజరు.. డాక్టర్ శ్రీను నాయక్‌కు ప్రశంసల జల్లు

**బాన్సువాడ, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

వైద్యుడిని దైవంతో సమానంగా ఎందుకు భావిస్తారో చాటిచెప్పే మానవీయ ఘటన బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చోటుచేసుకుంది. తాను అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ.. రోగులకు వైద్య సేవలు - మిగతా2లో

# తడి హిప్పర్గలో ఘనంగా 9వ పోషణ్ మాసం వే...




**మద్నూర్, సెప్టెంబర్ 24: (ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల్ తడి హిప్పర్గ గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్. పరిధిలో 9వ జాతీయ పోషణ్ మాసం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. "మన ఆరోగ్యం వాడే మన బాధ్యత" అనే నినాదంతో సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8, 2026 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం, పోషకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్కూల్ టీచర్. అంగన్వాడీ సిబ్బంది విమల. జాయిశ్రీ. మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు,

# అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -24(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం. చంద్రకాంత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ శ్రీదేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది డా. చంద్రకాంత్ ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. లక్ష్మీనారాయణతో పాటు ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ వి. శంకరయ్య, అధ్యాపకులు నాగానిక, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ గోదావరి, డాక్టర్ జి. సిద్ధురాజు, డాక్టర్ గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్, సంతోష్, శశి కుమార్, సంగీత, మహమూద్, పవన్ కుమార్, నరేష్ గౌడ్, సూపరింటెండెంట్ వసంత లక్ష్మి, హరికృష్ణ, రవీందర్, భూషణం, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట మండలంలో వరి ధాన్యం నిల్వ ఉంచిన పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 24** లింగంపేట మండలంలోని వరి ధాన్యం నిల్వ ఉంచిన తాత్కాలిక కేంద్రంగా వినియోగించనున్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ ను మరియు గోదాములను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం పరిశీలించారు ధాన్యం నిల్వ ఉంచిన స్థలాలను రహదారి సౌకర్యాలను లోడింగ్,అన్ లోడింగ్, వెంటిలేషన్, తదితర అంశాలను పరిశీలించారు రైతులకు ఇబ్బంది లేకుండా రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ ఉంచే గోదాములు ఫంక్షన్ హాల్ ల సామర్థ్యాన్ని ముందుగానే సమకూర్చాలని అధికారులు ఆదేశించారు

# లింగంపేట్ మండలంలో రెండు డీజేలు సీస్ కేసు నమోదు చేసిన పోలీసులు

**ప్రజా జ్యోతి, లింగంపేట్, సెప్టెంబర్ 24** లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రెండు డీజే లను పోలీసులు సీజ్ చేశారు డీజె యజమానులపై కేసులు నమోదు చేశారు, వినాయక మండపాల నిర్వహకులు డీజీలు ఏర్పాటు చేసుకోకుండా సాంప్రదాయ బద్ధంగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్సై దీపక్ కుమార్ సూచించారు



# వరి ధాన్యం నిల్వకు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ పరిశీలన

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి డివిజన్‌లోని లింగంపేట మండలంలోని వరి ధాన్యం నిల్వ కోసం గోదాం తాత్కాలిక నిల్వ కేంద్రంగా వినియోగించేందుకు అందుబాటులో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్‌లో అందుబాటులో ఉన్న స్థల విస్తీర్ణం, నేల పరిస్థితి, రహదారి సౌకర్యం, ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్‌కు ఉన్న అవకాశాలు, వెంటిలేషన్ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వరి ధాన్యం నిల్వకు ప్రాంగణం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం సేకరణ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన నిల్వ సామర్థ్యాన్ని ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న ప్రాంగణంలో నిల్వ చేయగల ధాన్యం పరిమాణాన్ని అంచనా వేసి, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పద్ధతిలో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు. సాంకేతిక, మౌలిక సదుపాయాలు, నిల్వ సామర్థ్యం, రవాణా సౌకర్యాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర సాధ్యాసాధ్యాల నివేదికను సిద్ధం చేసి తదుపరి చర్యల కోసం సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, సివిల్ సప్లైస్ అధికారి వెంకటేష్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ ప్రవీణ్, ఎంపీవో, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ ఇరిగేషన్, ఏఈ ఆర్‌అండ్‌బీ, ఏఈ మిషన్ భగీరథ, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్, పంచాయతీ కార్యదర్శి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హార్వెస్టింగ్ పాండ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలం మీశన్‌పల్లి గ్రామంలో నిర్మించిన హార్వెస్టింగ్ పాండ్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా హార్వెస్టింగ్ పాండ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పాండ్ వినియోగం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నీటి సంరక్షణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. పాండ్ వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో పనిచేసే వారికి అవసరమైన తాగునీరు, ఇతర మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు, వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా హార్వెస్టింగ్ పాండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణకు చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రోడ్డ ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్, ఎంపీడీవో తహీరా బేగమ్, తహసీల్దార్ ప్రేమ్, మండల స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, సర్పంచ్ ఉప సర్పంచ్ ఏపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలి

-మొదటిపేజీ తరువాయి



తగలకుండా తగిన ఎత్తులో ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 24, అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున, చెరువు వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. విగ్రహాలు వరుస క్రమంలో నిమజ్జనం జరిగేలా తహసీల్దార్, పోలీస్, మున్సిపల్, ఇరిగేషన్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భక్తులు, ప్రజలు నిమజ్జన కార్యక్రమంలో జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# గంగమ్మ ఒడిలో అద్భుతం...లవ్ ఆకారంలో గజమాల!



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -24(ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తాండలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. గణేష్ నిమజ్జనం సందర్భంగా గంగమ్మ ఒడిలో ఓ అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. భక్తులు వినాయక విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేసిన అనంతరం, గణేషుడి మెడలో వేసిన గజమాల నీటిపై లవ్ (హృదయ) ఆకారంలో తేలియాడటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. వీడియోలో యువకులు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని జలంలోకి నిమజ్జనం చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. విగ్రహం నీటిలో కరిగిపోయిన అనంతరం, మెడలో ఉన్న పూలమాలలు విడిపోకుండా గుండె ఆకారంలో నీటిపై తేలడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు "వెళ్తూ వెళ్తూ లవ్ యూ అని చెప్పిన గణేష్" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ అరుదైన దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భక్తులు జై బోలో గణేష్ మహారాజ్ కీ జై... అంటూ నినాదాలు చేస్తూ, ఈ ఘటనను గణపతి లీలగా భావిస్తున్నారు.

# విద్యార్థులు సేవా భావాన్ని అలవార్చుకోవాలి

**ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -24(ప్రజా జ్యోతి )** ప్రతి విద్యార్థులు సేవ భావాన్ని అలవార్చుకోవాలని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ అనగా జాతీయ సేవా పథకం (నేషనల్ సర్వీస్ స్కీమ్) అని, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకొని సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్– × పీఓ ఎస్. చంద్రకాంత్ మాట్లాడుతూ.. కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి నాలుగవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించుకుందామని తెలిపారు. ఎన్ఎస్ఎస్ లో భాగంగా ప్రతి సంవత్సరం ఏడు రోజుల పాటు ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, దీని ద్వారా వాలంటీర్లకు సమాజంలోని వివిధ వర్గాలతో అవినాభావ సంబంధాలు ఏర్పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ వి. శంకరయ్య, సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ అరుణ్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దిరాజు, కృష్ణ ప్రసాద్, డాక్టర్ గోదావరి, నాగనికా, సంతోష్, శశిధర్, సంగీత, మహమూద్, నరేష్ గౌడ్, లక్ష్మణ్, పవన్, వసంతలక్ష్మి, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కొత్తపల్లి గ్రామంలో రూ. 5 లక్షల ఎస్.డి.ఎఫ్ నిధుల ద్వారా గంగపుత్రుల సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించామని, అలాగే మున్సిపల్ నిధులతో కొత్తపల్లిలో హైమాక్స్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారని, దీంతో ఈ రోజు పనులు ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గంగపుత్రుల సంఘ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్, మున్సిపల్ ఏఈ వినోద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మత్తమల ప్రశాంత్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయమైన డిమాండ్లకు రాజకీయ రంగు పూయరాదు

-- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల డిమాండ్లను
-- రాజకీయ కోణంలో చూడడం సరికాదు
-- న్యాయమైన డిమాండ్లకు రాజకీయ రంగు పూయరాదు
-- విజయరామరాజు,డి టి ఎఫ్ అకాడమిక్ సెల్ కన్వీనర్



**లింగంపేట్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన కాకుండా ఉద్యోగ ,ఉపాధ్యాయులఆర్థిక డిమాండ్లు నెరవేరే పరిస్థితి ఉండదు విజయరామరాజు డి టి ఎఫ్ అకాడమిక్ సెల్ కన్వీనర్ గత రెండు, మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఆర్థికమైన డిమాండ్లు సాధన కోసం ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ కిందిస్థాయి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్ష నర్లు త్యాగాలు చేసినప్పటికీ, ప్రభుత్వానికి సహకరిస్తున్నప్పటికీ, మరోవైపు ప్రజలకు, ప్రభుత్వానికి సారథిగా ఉంటూ తమ సేవలను అందిస్తున్నప్పటికీ, న్యాయంగా రావలసిన ఐదు సంవత్సరాలకు ఒకసారి పిఆర్సి రావాల్సి ఉన్నప్పటికీ, డీఏల విషయంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వమే విధిగా ఆలోచించాల్సినటువంటి తరుణంలో, ఆర్థిక పరమైన డిమాండ్లను రాజకీయ కోణంలో ప్రభుత్వాలు చూడడం ప్రభుత్వానికి తగదు అని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ భావిస్తోంది.

**ప్రతి ఐదు సంవత్సరాల కోసం...!**

జీవిత అవసరాలు, జీవన ప్రమాణాలు సమాజంలో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా, ఆర్థికపరమైన అంశాలు కూడా ప్రభావం చూపుతాయి తద్వారా ఆ ప్రభావము ఉద్యోగులపై, ఉపాధ్యాయులపై, వాళ్లని నమ్ముకున్నటు వంటి కుటుంబాల పై తీవ్రమైన ప్రభావం ఉంటుందన్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచించకపోవడం అశాస్త్రీయ అంశంగా భావిస్తున్నాం ఈ నేపథ్యంలో, ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల వేతనాల విషయంలో వారికి రావలసినటు వంటి పెన్షన్ల విషయంలో ప్రతిదీ రాజకీయ కోణంలో చూడడం సరికాదు

**అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా..;**

మాట్లాడడం ,అధికారాన్ని కోల్పోయిన తర్వాత ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు ఇంకోరకంగా, మాట్లాడడం ప్రతిపక్షంలో ఉన్నటువంటి వాళ్లు, రేపు అధికారంలోకి వస్తే ,వాళ్ల వ్యవహార శైలిని గమనించకుండా ఎవరు ఎటువైపు ఉన్నారో, ఏ ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నారో.వాళ్ళ బాగోగులను ఆలోచించకుండా, రాజకీయ కోణంలో మాత్రమే సమస్య పరిష్కారం దొరుకుతుంది అని చెప్పడం హాస్యాస్పదమే అవుతుంది.

**2023 జూలై నాటికి పిఆర్సి గడువు...!**

ముగిసింది అన్న విషయాన్ని ప్రభుత్వానికి తెలియదా..? 2023 డిసెంబర్లో జరిగినటువంటి ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టో ఉద్యోగ ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్ల డిమాండ్లు అన్నిటిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని పరిష్కరిస్తుందని మేనిఫెస్టోలో పెట్టిన మాట వాస్తవం కాదా ?

**వేతన సవరణ, డిఏలు, కరువు బత్యం పేరిట..!**

ఇచ్చే ఆర్థిక లాభాలు, మరియు ఉద్యోగ విరమణ పొందినటువంటి వాళ్లకు, రావాల్సినటువంటి పెన్షనరీ బెనిఫిట్స్ ఎప్పటికైనా చెల్లించాల్సిందే అన్న విషయాన్ని రాజకీయ పార్టీలు మర్చిపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నాం.

**అధికారంలోకి రాకముందు...!**

ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరొక మాట ,అధికారం కోల్పోయినటువంటి ప్రతిపక్షాలు, ప్రతిపక్షంలో ఉన్నంతకాలం మాట్లాడే అంశాలు ,అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదో చేస్తామన్నటువంటి రాజకీయ పార్టీలు, వాళ్లు నమ్మించేటటువంటి మ్యానిఫెస్టోలు ,వాళ్లందరూ ప్రజల వైపు, ఉద్యోగుల వైపు, ఉపాధ్యాయుల వైపు పెన్షనర్ల వైపు ,ఉన్నారు అనుకోవడం మన భ్రమలే అవుతాయి.

**మరోవైపు రాజకీయ పార్టీల నాయకులు...!**

అసెంబ్లీ, పార్లమెంటులలో కూర్చొని ఏ అంశాలపై చర్చిస్తున్నారో వాళ్ళకే స్పష్టత లేనప్పుడు ఈ రాజకీయ వ్యవస్థ ఉద్యోగుల కోసం ఏం ఆలోచిస్తుందో, ఉద్యోగులుగా మనము ఆలోచించాల్సిన అవసరం ఉంది.కేవలం కంటి తుడుపు చర్యగా, రాజకీయ పార్టీలు ,ఉద్యోగ, ఉపాధ్యాయుల వైపు నిలబడ్డారు ,అనేది ఎంత అబద్ధమో, అధికార కోసం తహతహలాడే ప్రతిపక్ష పార్టీలు, ఉద్యోగ ఉపాధ్యాయుల మనస్తత్వాలను అర్థం చేసుకోకుండా, వాళ్ళ యొక్క శ్రమను అర్థం చేసుకోకుండా, ప్రభుత్వాలకు, ప్రజలకు అనుసంధానంగా ఉంటూ శ్రమకోర్చి ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రభుత్వాలకు ఎంత సహకారం చేశారో, రాజకీయ పార్టీలు అర్థం చేసుకోకపోవడం విచారకరంగా డిటిఎఫ్ భావిస్తున్నది.

**కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం...!**

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్నప్పటికీ, దాన్ని రద్దు చేసే అంశం రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంలోనే ఉందన్న విషయం ప్రభుత్వానికి తెలియదా.? సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతామని 2004 సంవత్సరంలో నియామకం పొందినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు నోటిఫికేషన్ ఇచ్చే నాటికి పాత పెన్షన్ విధానంలో ఉన్నారన్న విషయాన్ని మర్చిపోయి, వాళ్లను కూడా సిపిఎస్ లోకి లాగడం ఎంతవరకు సమంజసమో రాజకీయ పార్టీలు ఆలోచించాలి.

**వేతన సవరణ ప్రతి ఐదు సంవత్సరాలకు..!**

ఓసారి చేపట్టాల్సినటు వంటి ఆర్థికపరమైన అంశం ఇది నాన్ ప్లాన్ బడ్జెట్లో ఉంటుంది అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లోనే కేటాయించబడుతుందన్న విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్నటువంటి పది లక్షల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వాళ్లకు చెల్లించాల్సినటువంటి వేతనాలు బడ్జెట్లో ఎంత కేటాయించాలో ముందే ప్రకటించబడుతుంది.

**అది నాన్ ప్లాన్ బడ్జెట్ విధిగా..!**

చెల్లించాల్సినటువంటి వేతనాలు దీన్ని కూడా రాజకీయ కోణంలో చూడడం ప్రభుత్వానికి తగదు అలాగే 317 జీవోలో స్థానికతను కోల్పోయినటువంటి ఉద్యోగ ఉపాధ్యాయులకు 190 ఉత్తర్వుల ధార న్యాయం చేస్తానంటువంటి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చేర్చి, అధికారంలోకి వచ్చి, అన్యాయం పాలైనటువంటి వాళ్లకు ఏ న్యాయం చేసిందో, ఎందుకు న్యాయం చేయలేకపోయిందో, కిందిస్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్లు ఆలోచించాల్సినటువంటి అవసరం ఉంది. ఉద్యోగ విరమణ పొందినటువంటి పెన్షనర్ల కోసం, వారు ఎదురుకుంటున్నటువంటి అనారోగ్య సమస్యల విషయంలో ఎన్ని ఆసుపత్రుల చుట్టూ తిరగాలో ,హెల్త్ కార్డ్స్ మంజూరి విషయంలో, ఎందుకు ఆలస్యం అవుతుందో ప్రభుత్వానికి తెలియదా ?

**అనారోగ్యం పాలై ,ఆసుపత్రుల చుట్టూ...!**

తిరుగుతున్నటు వంటి పెన్షనర్లు అత్యవసరంగా అందించాల్సినటువంటి వైద్య సహాయం అందలేకపోతున్నప్పుడుస్పందించాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వంపై లేదా.? మరోవైపు ఆర్థికపరమైన డిమాండ్లన్నిటిని పరిష్కరించే క్రమంలో గత 30 ,40 సంవత్సరాల నుండి పోరాటాలకు అడ్రస్ గా మారిన కిందిస్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయులు జేఏసీ నాయకత్వాన్ని, సరైన దిశలో నడిపించాల్సినటు వంటి బాధ్యత ప్రస్తుత ఉద్యోగ ఉపాధ్యాయ యువతపై ఉందన్న విషయాన్ని మనం గమనించాలి.

**అసలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది..?**

ఐఏఎస్ అధికారులా లేక మంత్రివర్గంలో కూర్చొని క్యాబినెట్ నిర్ణయాలకు లోబడి పని చేస్తున్న మంత్రివర్గమా..? లేక అన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల డిమాండ్లను పరిష్కరిస్తారా? అన్న విషయంలో జేఏసీ నాయకత్వానికి ఈ ఆలోచన రాకపోవడం విచారకరంగా భావిస్తున్నాం. కిందిస్థాయి ఉద్యోగ ,ఉపాధ్యాయులు మాత్రమే ఉద్యమిస్తున్నటు వంటి క్రమంలో రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ,ఐఏఎస్, పోలీస్ డిపార్ట్మెంట్ ,రాష్ట్ర సెక్రటేరియట్ ఉద్యోగులు, యూనిఫామ్డ్ ఉద్యోగులు, గ్రూప్ వన్, టూ ,త్రీ ,ఫోర్ ఉద్యోగులు పోలీస్ అధికారులు ,వాళ్లు పొందే ఆర్థిక లాభాల వెనక కిందిస్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయుల , పోరాటాలు లేకుండా వాళ్లకు లాభం కలుగుతుందా అన్న విషయాన్ని కూడా

పై స్థాయి అధికారులు ఆలోచించాలి.ఈ క్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల డిమాండ్లను సాధించుకునే దిశగా, స్వేచ్ఛ జీవితాన్ని అనుభవించే క్రమంలో, మెరుగైన జీవితాన్ని గడిపే క్రమంలో, రాజకీయ వ్యవస్థను ప్రశ్నించకుండా, రాజకీయ నాయకుల వ్యవహార శైలిని అర్థం చేసుకోకుండా, పరిశీలించకుండా, ప్రశ్నించకుండా అన్ని విషయాలను రాజకీయాలకే వదిలేస్తే రాజకీయాల ద్వారా మాత్రమే ఉపాధ్యాయ ఉద్యోగ డిమాండ్లను పరిష్కరిస్తాయని, నమ్ముతున్నంతవరకు, రాజకీయాల వైపు మన ఆలోచన మారనంతవరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ,డిమాండ్లను మనం పరిష్కరించుకోలేము కాబట్టి, కింది స్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,రాజకీయ వ్యవస్థకు వ్యతిరేకంగా, ప్రశ్నించాలని, రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన డిమాండ్ ద్వారా, మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికపరమైన డిమాండ్లకు మార్గం దొరుకుతుందన్నటువంటి దిశగా ,ఆలోచించి, కింది స్థాయి ఉద్యోగ, ఉపాధ్యాయ ,పెన్షనర్లు , ఐక్య కార్యాచరణ ప్రణాళిక, సమైక్య ఉద్యమం, సమిష్టి ఆలోచన తో, బలమైన ఐక్య మరో పోరాటానికి సిద్ధం కావలసినటువంటి అవసరం ఉందని డిటిఎఫ్ భావిస్తున్నది.

లింగం పేట్ మండలంలో డి టి ఎఫ్ సభ్యత్వం విషయంలో లింగం పల్లి ఖుర్దు,అన్నా రెడ్డి పల్లి, గాంధీ నగర్,ఎల్లారం పాఠశాల లో సభ్యత్వం క్యాంపెయిన్ లో వచ్చిన సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు,దిలీప్, సురేష్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లింగంపేట మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా గ్యార్వి పండుగ హైకోర్టు సీనియర్ లాయర్ మోహిన్ అహ్మద్ ఖాద్రి ఆదిత్యం







**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 24** లింగంపేట మండల కేంద్రంలోని తన ఫామ్ హౌస్ లో హైకోర్టు సీనియర్ న్యాయవాది మోహిని అహ్మద్ ఖాద్రి నిర్వహించిన గ్యార్వి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రజలను నాయకులను ఆహ్వానించి మర్యాదలో ఎక్కడ లోటు రానివ్వకుండా చూసుకున్నారు,ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ ఖవ్వాలి గాయకులతో సంగీత విభావరి ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గాన్ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రజనీకాంత్ ఉపాధ్యక్షులు యునుస్ ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి సలీం డిఎం ఎసి సభ్యులు మోయిన్ జర్నలిస్టులు, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, అబ్దుల్ అహ్మద్, అహ్మద్



మోహినిద్దీన్, సునీల్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు ఎల్లారెడ్డి నియోజకవర్గంతో పాటు జిల్లా వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు పోలీసులు పాత్రికేయులు ఈ వేడుకకు హాజరయ్యారు

## బాన్సువాడలో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** బాన్సువాడలోని ఎస్.ఆర్.ఎన్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 29, 30 తేదీల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, శిక్షణలో చర్చించనున్న అంశాలు, జర్నలిస్టులకు అందించనున్న శిక్షణ వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు, ఛైర్మన్ ఓఎస్డీ రహ్మాన్, మేనేజర్ శైలేష్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.వై.గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, అవసరాలను కూడా మీడియా అకాడమీ కార్యదర్శి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సెప్టెంబర్ 29, 30 తేదీల్లో నిర్వహించే శిక్షణలో సుమారు ఎనిమిది ముఖ్యమైన అంశాలపై నిపుణులతో జర్నలిస్టులకు శిక్షణ అందించనున్నారు. సమాచార హక్కు చట్టం, తప్పొప్పుల పరిశీలన, నేర వార్తల కవరేజ్, వార్తా కథనాల రూపకల్పన, వార్తా సేకరణ, వార్తల ప్రాధాన్యత నిర్ణయం, వాస్తవ నిర్ధారణ, మీడియాచట్టాలు--నైతిక నియమాలు, జర్నలిజంలో పాటించాల్సిన వృత్తిపరమైన ప్రమాణాలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. జర్నలిజం రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మీడియా అకాడమీ కార్యదర్శి తెలిపారు. శిక్షణ ద్వారా పొందే జ్ఞానం జర్నలిస్టులు తమ రోజువారీ వృత్తి విధుల్లో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు రోజున నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మీడియా అకాడమీ కార్యదర్శి ఆహ్వానించారు. ముగింపు కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడేందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మీడియా అకాడమీ కార్యదర్శి నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థికి ఘనంగా సన్మానం



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 24** లింగంపేట్ మండలంలోని కొండాపూర్ తాండాకు చెందిన మంజ కాశీరాం కూతురు మంజ మౌనిక ఎంబీబీఎస్ సీటు సాధించి నందుకు గర్వకారణంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు, మరియు మంబోజిపేట్ తాండ సర్పంచ్ అన్నశ్రావ్ నాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ దశరథ్ నాయక్ తాండా పెద్దలు గిరిజన విద్యార్థికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు ఎంబీబీఎస్ సీటు సాధించినందుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తాండకు మంచి పేరు తీసుకు వచ్చినందుకు వారు ఆమెని అభినందించారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఎన్నికలకు 31 నామినేషన్లు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించారు.మొత్తం 15 మేనేజింగ్ కమిటీ సభ్యుల పదవులకు 31 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 25న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 26న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉప ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారి పి. రామమోహన్ జిల్లా సహకార అధికారి తెలిపారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు.. లింగంపేటలో ఘనంగా శోభాయాత్ర





**ప్రజా జ్యోతి, లింగంపేట్, సెప్టెంబర్ 24** లింగంపేట మండల కేంద్రంలో గణనాథుని నిమజ్జన శోభాయాత్ర బుధవారం వైభవంగా ప్రారంభమైంది. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గణనాథుడిని గులాబీ గజమాలతో ప్రత్యేకంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు సంతు పారిపల్లి , ఇంకా సంఘ సభ్యులు పాల్గొని ఈ వినాయక పండగను ఎంతో ఘనంగా నిర్వహించి పూజలు నిర్వహించారు

## లింగంపేట్ లో నిమజ్జనానికి తరలి వెళ్తున్న శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న భక్తులు,కళాకారులు

**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 24** లింగంపేట మండల కేంద్రంలో బుధవారం గణనాథుని శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది పూజలు అందుకున్న గణనాధులు నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు నిత్య దూప దీప నైవేద్యాలు ప్రత్యేక పూజలతో అలరింపచేసిన విగ్నేశ్వరునికి భక్తులు కనులు పండుగగా వీడ్కోలు పలుకుతున్నారు ఈ శోభాయాత్రలో భక్తులు కళాకారులు చేసిన నృత్యాలు అలరించాయి నిమజ్జన శోభాయాత్రకు ముందు గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డు ప్రసాదానికి వినాయక మండపాల నిర్వాహకులు వేలం నిర్వహించారు,డీజేలు లేక భక్తులు కళాకారులతో నృత్యాలు ఏర్పాటు చేశారు ఇట్టి నిమజ్జనానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు

## పోల్కంపేట్ లో ప్రజా సంక్షేమ పనులకు శ్రీకారం



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 24** లింగంపేట మండలంలోని పోల్కంపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాడుబడిన కరెంటు స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే గణనాథులని ఊరేగింపుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న వస్తువులను రోడ్లను శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివిటి రమేష్, ఎలక్ట్రిసిటీ లైన్ మెన్ రాజు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి 8వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -24(ప్రజా జ్యోతి )** పట్టణంలోని 8వ వార్డులో లబ్ధిదారులకు కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాదె తిరుపతి, మంచిర్యాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరల్ తాండలో భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం



**గాంధారి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం నేరల్తండలో ఆజాద్ హిందూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గురువారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువత ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బస్సి ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ బస్సి నర్సింగ్, యూత్ అధ్యక్షుడు బస్సి నర్సింగ్, బస్సి ఫతేసింగ్, ఇందల్ తదితరులు పాల్గొన్నారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కామారెడ్డి జిల్లాలో హ్యాండ్‌బాల్ ఎంపికలు

**అండర్--14, అండర్--17 బాలబాలికలకు సెప్టెంబర్ 25న ఎంపికలు**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఈ. శ్రీధర్ తెలిపారు. అండర్--14, అండర్--17 విభాగాల్లో బాలురు, బాలికలకు ఈ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ నెల 25వ తేదీన గాంధారి మండలం పొతంగల్ కలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి ఎచ్ ఎస్)లో హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు. క్రీడాకారులు ఉదయం 9 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలని నిర్వాహకులు సూచించారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. అండర్--14 విభాగంలో 2013 జనవరి 1వ తేదీ లేదా ఆ తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులని, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాలురు, బాలికలు పాల్గొనవచ్చని తెలిపారు. అండర్--17 విభాగంలో 2010 జనవరి 1వ తేదీ లేదా ఆ తర్వాత జన్మించిన విద్యార్థులు అర్హులని, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎంపికల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఎంపికలకు హాజరయ్యే ప్రతి క్రీడాకారుడు బోనఫైడ్ సర్టిఫికెట్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని, వయస్సు, గుర్తింపు ధ్రువీకరణ కోసం ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని సమర్పించాలని నిర్వాహకులు సూచించారు. అలాగే క్రీడాకారులు సరైన క్రీడా దుస్తులు, స్పోర్ట్స్ షూస్‌తో హాజరు కావాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల నుంచి హ్యాండ్‌బాల్ క్రీడపై ఆసక్తి ఉన్న అర్హత కలిగిన బాలురు, బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎంపిక పోటీల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. ఎంపికైన క్రీడాకారులకు తదుపరి స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు పీడీ నాగరాజు -- 9441042622, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఈ. శ్రీధర్ -- 9440004112 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## తహసీల్దార్ రేణుక చౌహాన్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ హియరింగ్



**గాంధారి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని జువ్వాడి, నాగ్లూర్ గ్రామాల్లో గురువారం ఎస్ఐఆర్ హియరింగ్ నిర్వహించినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిశీలించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రేణుక చౌహాన్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అందిన అభ్యంతరాలు, దరఖాస్తులపై హియరింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత, సంబంధిత వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. హియరింగ్ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంధన పొదుపే భవిష్యత్తుకు పునాది



**సిరికొండ, ప్రజా జ్యోతి :** భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన శక్తి సామర్థ్య బ్యూరో మరియు నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆదేశాల మేరకు, జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వుల ప్రకారం విద్యార్థుల్లో ఇంధన పరిరక్షణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో గురువారం సత్యశోధక్ పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు 6,7,8 తరగతుల విద్యార్థులకు "పాఠశాలలో – ఇంటిలో ఇంధనాన్ని ఆదా చేద్దాం" మరియు 9,10 తరగతుల విద్యార్థులకు "ఇంధన సంరక్షణే ఇంధన భద్రతకు కీలకం" అనే అంశాలపై విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. విద్యార్థులు ఇంధనాన్ని వృథా చేయకుండా వినియోగించడం, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు ఇంధన భద్రత వంటి అంశాలను తమ చిత్రాల్లో చక్కగా ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో ఇంధన పొదుపు అలవాట్లను పెంపొందించడం ద్వారా బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ చిత్రలేఖన పోటీ ప్రధాన ఉద్దేశం విద్యార్థుల్లో అవగాహనతో పాటు సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందించడమేనని, "ఇంధనాన్ని పొదుపు చేద్దాం – భవిష్యత్తును కాపాడుకుందాం" అనే భావనను విద్యార్థుల్లో నింపడమే లక్ష్యమని తెలియ పరిచడమైనది. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ చిత్రాలు గీసిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య బహుమతులు అందజేసి అభినందించారు. రెండు విభాగాలలో ఎంపికైన ఉత్తమ చిత్రాలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్టిపిసి కార్యాలయానికి పంపడమైనది . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్కోల్ లో మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం ఘనంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించన మాల సంఘం సభ్యులు చివరి రోజు కావడంతో కోలాటాలు నృత్యాలతో పిల్లలు యువకులు యువకులు సందడి చేశారు ఈ కార్యక్రమంలో మాల సంఘం సభ్యులు తలారి విజయ్, తలారి హేమంత్,నీరటి మనోజ్, నీరటి అన్వేష్, తలారి శ్రీనివాస్, నీరటి విష్ణు, తలారి గంగరాజు, సుంకరి సందీప్, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో గురువారం మండలానికి చెందిన పదిమంది లబ్ధిదారుల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఇసన్నపల్లి-2, కన్నాపూర్-1, పోసాని పేట్-2, రామారెడ్డి-2, రంగంపేట్-3 ఈ యొక్క చెక్కులను తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

## హార్వెస్టింగ్ పాండ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -24(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామంలో నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ పాండ్‌ను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా హార్వెస్టింగ్ పాండ్ నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం, అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలు, పాండ్ వినియోగం తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నీటి సంరక్షణకు చేపట్టిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాండ్ వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉందా అని ఆరా తీశారు. పని ప్రదేశంలో పనిచేసే వారికి అవసరమైన తాగునీరు, ఇతర మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు, వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా హార్వెస్టింగ్ పాండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణకు చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో రోడ్డ ప్రభాకర్, డీఆర్డీవో దామోదర్, ఎంపీడీవో తాహీరా బేగం,తహసీల్దార్ ప్రేమ్ కుమార్ , మండల స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, సర్పంచ్ మైసయ్య, ఉప సర్పంచ్, ఏపీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

## సెలైన్ ఎక్కించుకుంటూనే రోగులకు వైద్యం!



-మొదటిపేజీ తరువాయి

అందకుండా పోకూడదనే ఉద్దేశంతో ఓ ప్రభుత్వ వైద్యుడు సెలైన్ ఎక్కించుకుంటూనే విధులు నిర్వహించారు. రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావం, మానవత్వం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది. బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీను నాయక్ ఇటీవల అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కనీసం నిలబడలేని పరిస్థితి ఉన్నప్పటికీ, తాను విధులకు గైర్హాజరైతే ఆసుపత్రికి దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బందులు పడతారని భావించారు. దీంతో ఒక చేతికి సెలైన్ బాటిల్ ఎక్కించుకుంటూనే ఆసుపత్రికి వచ్చి తన విధులను కొనసాగించారు. ఆసుపత్రికి ప్రతిరోజూ బాన్సువాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా రోగులు వస్తుంటారు. ముఖ్యంగా అత్యవసర విభాగానికి నిరంతరం రోగులు వస్తూనే ఉంటారు. ఈ పరిస్థితుల్లో తాను అనారోగ్యంగా ఉన్నాననే విషయాన్ని పక్కనపెట్టి డాక్టర్ శ్రీను నాయక్ ఎమర్జెన్సీ విభాగంలో రోగులను పరీక్షించి, వారికి అవసరమైన వైద్య సేవలు, మందులు అందించారు.

**ఒకవైపు పేషెంట్.. మరోవైపు డాక్టర్!**

ఒక చేతికి సెలైన్ బాటిల్ ఎక్కించుకుని, మరోవైపు రోగులను పరీక్షిస్తూ వైద్యం అందిస్తున్న డాక్టర్ శ్రీను నాయక్‌ను చూసి ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి బంధువులు ఆశ్చర్యానికి గురయ్యారు. తన ఆరోగ్యం కంటే రోగుల ఆరోగ్యానికే ప్రాధాన్యత ఇచ్చిన ఆయన అంకితభావాన్ని చూసి పలువురు అభినందించారు. "ఇలాంటి వైద్యుల వల్లే ప్రభుత్వ ఆసుపత్రులపై పేద ప్రజలకు నమ్మకం పెరుగుతోంది" అంటూ రోగులు, వారి బంధువులు ప్రశంసించారు. వైద్య వృత్తి పట్ల అంకితభావానికి, మానవత్వానికి డాక్టర్ శ్రీను నాయక్ చూపిన ఈ ఘటనకు తోటి వైద్య సిబ్బంది, ఆసుపత్రికి వచ్చిన ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో జిల్లా వ్యాప్తంగా డాక్టర్ శ్రీను నాయక్‌పై అభినందనలు వ్యక్తమవుతున్నాయి. తాను నీరసంగా ఉన్నా.. రోగుల సేవే ముఖ్యమని భావించి వృత్తి ధర్మాన్ని నెరవేర్చిన డాక్టర్ శ్రీను నాయక్‌ను పలువురు "శభాష్ డాక్టర్" అంటూ అభినందిస్తున్నారు.

# రైతు హామీల అమలుకు సైకిల్ సమరం!

**27న బోధన్ నుంచి జగిత్యాల వరకు కిసాన్ మోర్చా యాత్ర**

**సంపూర్ణ రుణమాఫీ.. బోనస్.. రైతు భరోసా బకాయిలు వెంటనే చెల్లించాలి.**

**కౌలు రైతులకు న్యాయం చేయాలి.. షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలి.**

**ఎడపల్లిలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సూర కిరణ్ డిమాండ్.**



**ఎడపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 27న బోధన్ నుంచి జగిత్యాల వరకు సైకిల్ యాత్ర నిర్వహించనున్నట్లు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సూర కిరణ్ తెలిపారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధన కోసం సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. బోధన్ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర సుమారు 180 గ్రామాల మీదుగా అక్టోబర్ 4న జగిత్యాలకు చేరుకుంటుందని వెల్లడించారు.

**రుణమాఫీ.. బోనస్ వెంటనే ఇవ్వాలి.**

రైతులకు ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని, పంటలకు ప్రకటించిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని సూర కిరణ్ డిమాండ్ చేశారు. అలాగే రైతు భరోసా నిధుల బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కౌలు రైతులకు న్యాయం చేయడంతో పాటు వారికి కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**షుగర్ ఫ్యాక్టరీ తెరవాలి.**

బోధన్‌లో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెరకు రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.

**వంద సైకిళ్లతో యాత్ర.**

ఈ నెల 27న బోధన్‌లో సైకిల్ యాత్ర ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ ధర్మపురి అరవింద్, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తదితరులు హాజరై జెండా ఊపి యాత్రను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సుమారు 100 సైకిళ్లతో యాత్ర ప్రారంభం కానుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై చేపడుతున్న ఈ యాత్రలో గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల నుంచి రైతులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూర కిరణ్ పిలుపునిచ్చారు.

## పోషణ్ అభియాన్ పోషణ మాసం శ్రీమంతాలు సిడిపిఓ నందిని ఒకటో వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందజేశారు..





**ప్రజా జ్యోతి బోధన్, సెప్టెంబర్ 24:** పిల్లల్లో పోషకాహార లోపాలను నివారించేందుకు సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీడీపీవో నందిని అన్నారు. బోధన్ పట్టణంలోని 1వ వార్డు అచ్చన్‌పల్లి జీపీ భవన్‌లో గురువారం నిర్వహించిన 9వ పోషణ్ మాసఉత్సవాల్లో ఆమెపాల్గొని మాట్లాడారు. మన చుట్టూ అందుబాటులో ఉండే ఆకుకూరలు, కాయగూరలు, పప్పులు తదితర ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారా తక్కువ ఖర్చుతోనే శరీరానికి అవసరమైన అధిక పోషకాలను అందించవచ్చని ఆమెవివరించారు. పిల్లల వయస్సును బట్టి వారికి ఎలాంటి ఆహారం అందించాలి, ఎలాంటి పోషకాలు అవసరమనే విషయాలపైతల్లులకుఅవగాహనకల్పించారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అందిస్తున్న అంగన్‌వాడీ సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పోషకాహార కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. లబ్ధిదారుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి ప్రభుత్వం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక పక్షపాతి ప్రభుత్వం అని, వారి సమస్యలను ఒకొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తుందని అల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ గోషామహల్ లో జలమండలి గుర్తింపు కార్మిక సంఘం తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయాన్ని తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డితోకలసి మధు యాష్కీ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

## శ్రీ చక్రేశ్వర గణేష్ నిమజ్జన శోభాయాత్రను జయప్రదం చేయాలి...



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 24..** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని 11 రోజులుగా పూజలు అందుకుంటున్న గణనాథుని నిమజ్జన శోభాయాత్ర నేడు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బోధన్ సార్వజనిక్ ఉత్సవ కమిటీ? అధ్యక్షుడు ???పూజారి లింగం తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా అయన ? మాట్లాడుతూ.. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా,భక్తి శ్రద్ధాల మధ్య నిమజ్జన మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. 12 రోజుల పూజల అనంతరం ఈ నెల 25న (అనంత చతుర్ధశి)శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ చక్రేశ్వర శివాలయం నుంచి గణనాథుని నిమజ్జన శోభాయాత్ర కోలాహలంగా,భాజా భజం త్రీలతో, ఆధ్యాత్మిక వాతావరణములో ప్రారంభమవుతుందని వెల్లడించారు. అంతకుముందు మధ్యాహ్నం 1 గంట నుంచి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ శోభాయాత్రలో పట్టణ ప్రముఖులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గాణనాథుని నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ?ఈ సమావేశంలో శివాలయం కమిటీ సభ్యులు లక్ష్మణ్ రావ్ పటేల్, సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బీర్కూర్ బుజ్జి, మాసుల శ్రీనివాస్, గుమ్ముల అశోక్ రెడ్డి, బక్కన్న, కడికే శివ, రుద్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన కేంద్రంలో వ్యక్తి ఆత్మహత్య

**గదిలో ఉరివేసుకుని మృతి.. ఎడపల్లి పోలీసుల కేసు నమోదు**

**ఎడపల్లి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని విపస్యన ధ్యాన కేంద్రంలో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం వెలుగుచూసింది. ఎస్సై ముత్యాల రమ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా భైంసా మండలం శాస్త్రినగర్ కాలనీకి చెందిన డోంగ్రే అశోక్ (55) కుమారుడు రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి అశోక్ ముభావంగా ఉంటూ ఎవరితోనూ సరిగా మాట్లాడకుండా, పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. అశోక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని కుటుంబ సభ్యులు, బంధువులు భావించి ఎడపల్లి మండలం పోచారం గ్రామంలోని విపస్యన ధ్యాన కేంద్రంలో చేర్పించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ నెల 16న అశోక్‌ను ధ్యాన కేంద్రానికి తీసుకొచ్చి చేర్పించారు. అయితే బుధవారం రాత్రి భోజనం అనంతరం తన గదిలో పడుకుంటానని చెప్పి వెళ్లిన అశోక్ గురువారం మధ్యాహ్నం వరకు బయటకు రాలేదు. దీంతో అనుమానం వచ్చిన నిర్వాహకులు గది తలుపులు పగలగొట్టి చూడగా సీలింగ్ ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆయుర్వేదానికి పూర్వ వైభవం

**హైదరాబాద్ :** ప్రాచీన భారతీయ వైద్య విధానమైన ఆయుర్వేదానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకొస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. నాంపల్లిలోని ఫ్యాప్సీ భవన్‌లో బీజేపీ మెడికల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన 11వ ఆయుర్వేద డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. ఆయుర్వేదం భారతదేశ ప్రాచీన వైద్య సంప్రదాయమని పేర్కొన్నారు. గతంలో దేశాన్ని పాలించిన మొఘలులు, బ్రిటిష్ పాలకులు ఆయుర్వేద వైద్య విధానాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఆయుర్వేదానికి దేశవ్యాప్తంగా గుర్తింపు పెరుగుతోందని తెలిపారు. ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు ఉపశమనం లభిస్తోందని రామచందర్‌రావు పేర్కొన్నారు. ప్రజలకు ఆయుర్వేదంపై మరింత అవగాహన కల్పించడంతోపాటు, సంప్రదాయ వైద్య విధానాలను ఆధునిక పరిశోధనలతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం నుంచి ఆయుర్వేద ఉత్పత్తుల ఎగుమతులు 20 శాతం పెరిగినట్లు ఆయన గుర్తుచేశారు.

## గురడిరెడ్డి కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం కేంద్రంలో గడ్కోల్ గ్రామం లో రెడ్డి కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు మహిళలు కోలాటంతో డ్యాన్స్ నిర్వహించి యువకులు ఆనందంతో డ్యాన్సతో నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## విజయలక్ష్మీ ఆసుపత్రిలో అన్నదానం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి) :** నగరంలోని ఖలీల్ వాడిలోని బండారి గ్రూప్ విజయలక్ష్మీ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఆసుపత్రి వైద్యులు డా.బండారి సుజాత, ఫోరెన్సిక్ మెడిసిన్ డా.బి.వి.నాగమోహన్ రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ బండారి భోజన్న, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24:** అభివృద్ధి పనులను అడ్డుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి హెచ్చరించారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లు, హై లెవల్ వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. సుద్దపల్లి బ్లాక్‌స్పాట్ వద్ద గతంలో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.38 కోట్ల నిధులను వంతెన నిర్మాణానికి మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లను బెదిరిస్తూ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని సతీష్‌రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అనుచరులమంటూ కొందరు మొరం, ఇసుక పనులు తామే చేస్తామని, ఇతరులకు అనుమతులు ఇవ్వవద్దని కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయంలో అనుమతుల విషయంలోనూ అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సతీష్‌రెడ్డి కోరారు. సుద్దపల్లి, యానంపల్లి, సుద్దులం, మైలారం, రామడుగు, దుబ్బాక, మెంట్రాస్‌పల్లి, సాంపల్లి తదితర గ్రామాల ప్రజలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వారిని నిలదీసే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ఎంఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయాల ముట్టడి చేపడతామని సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు. సుద్దపల్లి బ్లాక్‌స్పాట్ వద్ద హై లెవల్ బ్రిడ్జి, రెండు సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వౌన్నాజీపేట్ అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారుల తనిఖీలు

-మొదటిపేజీ తరువాయి

సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో పలు ప్రాంతాలను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం ఫారెస్ట్ అధికారి రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో టేకు చెట్లను అక్రమంగా నరికినా, అటవీ భూమిని ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా అడవి జంతువులను వేటాడేందుకు లేదా వాటికి హాని కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడేందుకు అటవీ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అటవీ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## ఆకాష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్), సెప్టెంబర్ 24:** ఇందల్వాయి మండలంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకాష్ తండ్రి మల్లేశ్వరం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం పరామర్శించారు. మండల ఉపాధ్యక్షుడు మహిపాల్ నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే భూపతిరెడ్డి మల్లేశ్వరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజల యోగక్షేమాలు, స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే భూపతిరెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి



**సోనాల :** సొనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సూసింద్ అనే కౌలురైతు గత కొన్ని రోజుల క్రితం సాగు చేస్తున్నా పంట పొలం లోనే పురు గుల మందుతాగి ఆత్మహత్మ చేసుకున్న కుటుంబాన్ని రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు షారుక్ కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వాస్తవ ఆర్థి క స్థితిగతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసుకుం టూ, తాను తీసుకున్న కౌలు భూమి 4 ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా సందర్భంలో తను సాగుచేస్తున్న పంట భూమిలో పత్తికట్టే తీస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి మరియు గత ఏడాదిలో ఆశించినంత పంట దిగుబడి రాక వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వాస్తవంగా గత సంవత్సరం ఆగస్టు 16 నుండి నవంబర్ 04 వరకు కురిసిన అతి భారీ వర్షాలకి పంటాం తాయు ఎదుగకుండా మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అధిక వర్షపాతలు నమోదు కావడంతో తాను సాగుచేసిన పంట భూమిలో ఆశించినంత పంట దిగుబడి రానందున మరియు ఈ ఖరీఫ్‌లో ఆశించినంత పంట ఎదుగుదల లేకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారంతో పాటు ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటట్ షారుక్, సునీల్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## కుచులాపూర్‌లో ఘనంగా పోషణ మాసం



**బోథ్ :** బోథ్ మండలంలోని కుచు లాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ రకాల ఆకు కూరలు, కూరగాయలు, పప్పులు, గుడ్లు, పండ్లు పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం మూలంగా ఆరోగ్యకరమైన కుటుంబా ల సమాజాన్ని నిర్మించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మైలి నారాయణ, ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ, నరసమ్మ, సూపర్వైజర్ మౌనిక, ఎంపీపీ ఎస్ స్కూల్ చైర్మన్, ప్రమీల, హెచ్ఎం సంధ్యారాణి, రణధీర్, దీపిక, లక్ష్మి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని మోదీ రాజీనామా చేయాలి

### ఎన్నికల సంఘంపై వస్తున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలి
### ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల :** దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్న వేళ ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిదని ఎంపీ వంశీకృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల అర్హతలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీకి జవాబుదారీనా.. లేక రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జవాబుదారీనా అని వంశీకృష్ణ ప్రశ్నించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాలో మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమేనని ఎంపీ అన్నారు. కోట్లాది మంది ఓటర్లకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలిచేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కోరారు. ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు మౌనం సమాధానం కాదని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ పై తన బాధ్యతను స్పష్టం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులకు జెండా ఊపి స్వాగతం



**మంచిర్యాల :** సీసీసీ నస్పూర్‌లో గురువారం గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు హిందూ ఉత్సవ సమితి వేదిక వద్ద నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ జెండా ఊపి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్, సతీష్ భవాని (కామాఖ్య దేవాలయం), నస్పూర్ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ రఘుపతిరావు, రాజలింగం, శ్రీరామోజ్ రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. గణనాథుల శోభాయాత్ర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా కొనసాగిన గణేశుడి శోభయాత్ర





జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం రోజున గణేశుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది.తొమ్మిది రోజులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మహిళలు,యువతి యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. చేరుకున్నాడు.పలు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం నిర్వహించారు. మండల కేంద్రంలో ని ఆర్యవైశ్య సంఘం మరియు వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంలో మాదంశెట్టి భూమేష్ అండ్ బ్రదర్స్ పాల్గొని రూపాయలు 41 వేలకు లడ్డూను దక్కించుకున్నారు.ఆ గ గణనాథుడి వద్ద శోభాయాత్ర నిమజ్జనం కోసం వాహనాన్ని అలంకరించిన తీరు , మహిళలు, యువతీ యువకులు చిన్నారులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.శోభాయాత్ర అనంతరం సమీపంలోని చెరువులు గోదావరిలో గణేషుడిని నిమ్మజ్జనం చేశారు.భారీ వర్షం పడిన, కరెంట్ లేకపోయినా గణేశుడి శోభయాత్ర మాత్రం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగింది,శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## కాచిగూడ రైల్వేస్టేషన్ కొత్త సొబగులు


**హైదరాబాద్ :** భాగ్యనగర చారిత్రక శోభకు, నిజాం కాలం నాటి నిర్మాణ వైభవానికి ప్రతీకగా నిలిచే కాచిగూడ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూనే ప్రయాణికులకు ఆధునిక సదుపాయాలు అందించేలా స్టేషన్ పునరాభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే ప్రాథమిక ప్రణాళిక సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ కాన్సెప్ట్ ప్లాన్ ప్రకారం సుమారు రూ.474.29 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను ఆధునీకీకరించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రస్తుతం ఇది కేవలం డ్రాఫ్ట్ ప్లాన్ మాత్రమేనని, తుది ప్రణాళికలో కొన్ని మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు.స్టేషన్ పశ్చిమ వైపున ఉన్న పురాతన హెరిటేజ్ భవనాన్ని యథాతథంగా పరిరక్షించాలని ప్రతిపాదించారు. అదే సమయంలో తూర్పు వైపు, అంబర్‌పేట వైపున ఆధునిక టెర్మినల్ భవనాన్ని నిర్మించేలా డ్రాఫ్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దీంతో పాత నిర్మాణానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుతూనే కొత్త అవసరాలకు అనుగుణంగా స్టేషన్‌ను విస్తరించే అవకాశం ఏర్పడుతుంది. ప్లాట్‌ఫాంల పైన 72 మీటర్ల వెడల్పు, 115 మీటర్ల పొడవుతో విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఫుడ్ కోర్టులు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, రిటైల్ అవుట్‌లెట్లు, ప్రదర్శన హాళ్లు, పిల్లల ఆట స్థలాలు వంటి సదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రయాణికులు రైలు కోసం వేచి ఉండే సమయంలో మెరుగైన సౌకర్యాలు పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు.స్టేషన్‌లో రద్దీని తగ్గించి ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడంపై కూడా ప్రణాళికలో దృష్టి పెట్టారు. రైలు ఎక్కే ప్రయాణికులు, రైలు దిగే ప్రయాణికులు ఒకరికి ఒకరు అడ్డంకిగా మారకుండా విడివిడిగా మార్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌కు పక్కనే ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్‌తో మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు స్కైవాక్ నిర్మాణాన్ని కూడా ప్రతిపాదించారు. పశ్చిమ, తూర్పు వైపుల వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలో పొందుపరిచారు. రైలు, బస్సు, వ్యక్తిగత వాహనాల రాకపోకలను సమన్వయం చేసేలా మల్టీమోడల్ కనెక్టివిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది

## దసరా నాటికి పదవులు పంపకం

**నల్గొండ :** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో, అధికార కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్టు ప్రణాళికలు రచిస్తోంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే పదవుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికి పార్టీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. రాబోయే ఎన్నికల వ్యూహంలో భాగంగా ఈ నియామకాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోంది. ఇందులో భాగంగానే వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సహకార సంఘాలు, ఖంఅూ, మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారుఇటీవల ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పార్టీ అధిష్టానంతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ భేటీలో ఆశావహుల జాబితాను హైకమాండ్‌కు సమర్పించినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నియామకాలపై తుది నిర్ణయం వెలువడనుంది. విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి, కార్యకర్తలకు దసరా కానుకగా అందించాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం.గత ఎన్నికల నుంచి పార్టీకి అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకులు, గ్రాస్‌రూట్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అదే సమయంలో పార్టీలోకి కొత్తగా చేరిన నాయకులకు సుమారు 20 శాతం మేర ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంది. అలాగే సామాజిక సమతుల్యతను కాపాడడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు సముచిత స్థానం కల్పించనున్నారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా ఖాళీగా ఉన్న పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ వంటి ఇతర కీలక పదవులను కూడా భర్తీ చేసే ఆలోచనలో నాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది.మొత్తానికి.. దసరా పండుగ వేళ కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయే ఈ నామినేటెడ్ పదవుల జాబితా పార్టీలో నెలకొన్న అసంతృప్తులను తొలగించి, శ్రేణుల్లో జోష్ నింపుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. రాబోయే రాజకీయ పోరుకు ఈ నియామకాలు ఒక బలమైన పునాదిగా మారుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు

## బిజినెస్

### ఫార్మా రంగంలో రెండంకెల వృద్ధి




**న్యూఢిల్లీ :** దేశీయ ఫార్మా రంగం భారీ వృద్ధిని నమోదు చేసుకుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఫార్మా సంస్థల ఆదాయంలో వృద్ధి 11 శాతం నుంచి 13 శాతం మధ్యలో ఉండనున్నట్టు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. కిందటేడాది సింగిల్ డిజిట్ 8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న ఫార్మా రంగం..ఈసారి రెండంకెల వృద్ధికి చేరుకోనున్నదని తెలిపింది. ప్రధానంగా ఎగుమతులు పుంజుకోవడంతోపాటు దేశీయంగా డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని విశ్లేషించింది. అయితే, ముడి సరుకులు, ఇంధన, రవాణా ఖర్చులు పెరుగడం వల్ల నిర్వహణ లాభాల మార్జిన్లు 150-200 బేసిస్ పాయింట్లు తగ్గి 21-21.5 శాతానికి పరిమితం కావచ్చునని అంచనావేస్తున్నది. దీంతో అధిక ఆదాయ వృద్ధి పూర్తిగా నికర లాభాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు కూడా మెండుగావున్నాయని పేర్కొంది. కంపెనీల లాభాల మార్జిన్లపై ఒత్తిడి ఉన్నప్పటికీ, బలమైన నగదు ఉత్పత్తి, ద్రవ్య లభ్యత, పటిష్టమైన బ్యాలెన్స్ షీట్ల కారణంగా ఈ రంగం రుణ పరపతి స్థాయిలు దృఢంగానే ఉంటాయని అంచనావేస్తున్నది. అత్యధికంగా అమెరికాకు ఎగుమతి అవుతున్న దేశీయ ఔషధ ఎగుమతుల్లో 83 శాతం ఫార్ములేషన్ వాటా ఉన్నది.

### పీఎంఎస్ రూల్స్ సరళతరం

#### ఐపీవోల్లో పోర్ట్‌ఫోలియో మేనేజర్ల పెట్టుబడులకు సెబీ అనుమతి




**ముంబై :** మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) విధానం సమగ్ర పునర్వ్యవస్థీకరణకు సై అన్నది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (పోర్ట్‌ఫోలియో మేనేజర్లు) రెగ్యులేషన్స్ 2026కు గురువారం సెబీ బోర్డు ఆమోదం తెలిపింది. ప్రస్తుతమున్న 2020 రెగ్యులేషన్స్ స్థానంలో అమల్లోకి వస్తున్న ఈ మార్పులతో పీఎంఎస్ క్లైయింట్లకు పెట్టుబడి అవకాశాలు పెరుగనున్నాయి. అంతేగాక అనవసరమైన నిబంధనలు తొలగిపోనున్నాయి. ఈ క్రమంలోనే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ల (ఐపీవో)లో, ప్రైమరీ మార్కెట్ డెట్ ఇష్యూల్లో పెట్టుబడులకు పోర్ట్‌ఫోలియో మేనేజర్లకు మార్గం సుగమమైంది. విస్తృత శ్రేణి విదేశీ సెక్యూరిటీలకూ లైన్ క్లియరైంది. ఇదిలావుంటే ఫిజికల్లీ సెటిల్డ్ నాన్-అగ్రికల్చరల్ కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్ట్స్‌లో పాల్గొనడానికి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ)ను అనుమతించాలని సెబీ నిర్ణయించింది.

# పండుగ ఖర్చులు అప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: పండుగ ఖర్చులు అమాంతం పెరిగిపోతున్నాయి. ప్రస్తుత సంవత్సరంలో పండుగ సీజన్‌లో భారతీయులు తమ ఖర్చులు పెంచుకోవడానికి ఆసక్తి చూపేవారి సంఖ్య చాలా తక్కువ మంది ఉన్నట్టు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇన్‌మొబి అడ్వైర్టైజింగ్ తాజాగా విడుదల చేసన తన సర్వేలో ఈ పండుగ సీజన్‌లో రూ.50 వేలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టాలనుకునే వారు భారీగా పెరిగారు. ఇదే సమయంలో రూ.10 వేల స్థాయిలో ఖర్చు పెట్టేవారిలో పెద్ద వృద్ధి నమోదుకాలేదు. మొత్తంమీద ఈ పండుగ సీజన్‌లో తమ ఖర్చులు పెంచుకునేవారు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం. దేశవ్యాప్తంగా ఆగస్టు 7 నుంచి 11 వరకు 1,110 మంది పురుషులు, స్త్రీల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా సర్వే సంస్థ ఈ నివేదికను రూపొందించింది. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 22 శాతం మంది రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు, రూ.50 వేలకు పైగా ఖర్చు చేద్దామనుకునే వారు 15 శాతం చొప్పున అధికమయ్యారు. సుమారు 60 శాతం మంది వినియోగదారులు పండుగలకు ఒక నెల ముందుగానే కొనుగోళ్లు చేయడానికి ప్రణాళికలు వేసుకుంటుండగా..29 శాతం మంది మాత్రం కేవలం వారం రోజుల ముందు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. 77 శాతం మందిదేశీయ వినియోగదారులు తమ పండుగ షాపింగ్ బడ్జెట్‌ను పెంచుకుంటున్నారు. ఐదుగురిలో ముగ్గురు పెట్టే ఖర్చు రూ.10 వేల కంటే అధికంగా ఖర్చుచేయాలని చూస్తున్నారు.



# పెరుగుతున్న ముడిచమురు ధరల ఎఫెక్ట్..
# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్‌లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ్టి (గురువారం) ట్రేడింగ్‌లో భారీ నష్టాలను చవిచూశాయి. పెరుగుతున్న ముడిచమురు ధరలు (జతీబఒవ ాఱశ్రీ ూతీఱఎవ), ప్రపంచ మార్కెట్లలో అమ్మకాల ప్రభావంతో ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకునేందుకు వెనుకంజవేశారు. దాంతో బ్యాంకింగ్, ఆర్థికరంగ షేర్లలో భారీగా అమ్మకాలు జరిగాయి. సెన్సెక్స్ (ూవఅంవఞ) 1,247.71 పాయింట్లు నష్టపోయి 73,580.54 వద్ద ముగిసింది. నిఫ్టీ (చీఱట్‌ఎ) 383.70 పాయింట్లు కోల్పోయి 23,063.10 వద్ద స్థిరపడింది. అయితే ఈ మార్కెట్ పతనం ప్రధాన షేర్లకు మాత్రమే పరిమితం కాలేదు. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 2.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 1.53 శాతం నష్టపోయాయి. నిఫ్టీలో మూడు షేర్లు మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయి ఒత్తిడి పెంచాయి. బ్యాంకింగ్, ఆర్థికరంగ షేర్లపై అమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా భారీగా నష్టపోయాయి. పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, అంతర్జాతీయ మార్కెట్లలో అనిశ్చితి ఈ రంగంపై ఇన్వెస్టర్ల ఆందోళనను పెంచాయి.



మీడియా, ఫార్మా సూచీలు కూడా నష్టాల్లో ముగిసినా మిగతా రంగాలతో పోలిస్తే నష్టం తక్కువగా ఉంది. నిఫ్టీ 23,000 స్థాయిని నిలబెట్టుకోలేకపోతే 22,900-22,800 వరకు పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,200 స్థాయి తక్షణ నిరోధంగా ఉంటుందని పేర్కొన్నారు. ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ మార్కెట్ పరిణామాలపై ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారని నిపుణులు అన్నారు.

# హసరంగ మళ్లీ దూరం..
# వన్డే సిరీస్‌లో శ్రీలంక నిలబడేనా..!

ఇంగ్లండ్ పర్యటనలో తేలిపోతున్న శ్రీలంకు మరో షాక్. అసలే.. టీ20 సిరీస్‌లో వైట్‌వాష్‌కు లోనైన బాధ నుంచి తేరుకోకముందే.. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ వన్డేలకు దూరమయ్యాడు. మూడు వన్డేల సిరీస్‌కు ముందే కారణంగా ఈ సీనియర్ ఆల్‌రౌండర్ స్వదేశానికి రానున్నాడు. ఈ విషయాన్ని గురువారం లంక క్రికెట్ వెల్లడించింది. శ్రీలంక స్పిన్ అస్త్రంగా పేరొందిన వనిందు హసరంగ మరో ద్వైపాక్షిక సిరీస్‌కు దూరమయ్యాడు. ఇటీవల కాలంలో తరచూ గాయాలతో జట్టుకు దూరమవుతున్న ఈ మిస్టరీ బౌలర్ .. ఈసారి కూడా రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో తొలి వన్డేకు ముందు నెట్స్‌లో హసరంగ ఇబ్బందిపడడమే అందుకు కారణం. బౌలింగ్ చేస్తుండగా.. వెన్ను కింది భాగంలో నొప్పి మొదలైంది. దాంతో అతడు తొలి వన్డే ఆడలేదు. అనంతరం పరీక్షలు నిర్వహించగా.. వైద్యులు విశ్రాంతి సూచించారు. దాంతో.. వన్డే సిరీస్ మొత్తం హసరంగ అందుబాటులో ఉండదని లంక క్రికెట్ తెలిపింది. మూడేళ్ల క్రితం వన్డే వరల్డ్‌కప్‌లో గాయపడిన హసరంగ.. అప్పటి నుంచి ఆడింది కొన్ని మ్యాచ్‌లే. ప్రపంచకప్ లీగ్ దశ ఐర్లాండ్‌పై మూడు వికెట్లతో మెరిసిన హసరంగ.. గాయంతో టోర్నీ నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరుగుతున్న తొలి వన్డేలో కెప్టెన్ కుశాల్ మెండిస్(121) శతకంతో.. లంక 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసింది.




# వెస్టిండీస్ కెప్టెన్ ప్రపంచ రికార్డు

విధ్వంసకర సెంచరీతో చెలరేగింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన మాథ్యూస్.. జింబాబ్వే బౌలర్లను ఉతికారేసింది. కేవలం 15 బంతుల్లో 26 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 182 పరుగులు చేసి తృటిలో డబుల్ సెంచరీని చేజార్చుకుంది. ఫలితంగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 299 పరుగులు చేసింది. అనంతరం ఈ భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 43.3 ఓవర్లలో 200 పరుగులకు ఆలౌటైంది. దీంతో 99 పరుగుల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. జింబాబ్వే బ్యాటర్లలో మోడెస్టర్ ముపాచిక్వా టాప్ స్కోరర్‌గా నిలవగా.. విండీస్ బౌలర్లలో ఆలియా అల్లైన్ మూడు, అశ్మిని మునిసార్, ఫ్లెచర్ తలా రెండు వికెట్లు పడగొట్టింది. ఇక ఈ మ్యాచ్‌లో భారీ సెంచరీతో చెలరేగిన మాథ్యూస్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకుంది. వెస్టిండీస్ మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు బ్యాటర్‌గా ఆమె చరిత్రకెక్కింది. ఇంతకుముందు ఈ దిగ్గజ ఆల్‌రౌండర్ స్టెఫానీ టేలర్ (171) పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్‌తో ఆ రికార్డును హేలీ మాథ్యూస్ అధిగమించింది. అదేవిధంగా వన్డేల్లో ఒకే క్యాలెండర్ ఈయర్‌లో రెండుసార్లు 150కి పైగా పరుగులు సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా హేలీ మాథ్యూస్ నిలిచారు. ఇదే ఏడాది మేలో ఐర్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో కూడా మాథ్యూస్ 159 పరుగులు పరుగులు చేసింది. ఇక ఓవరాల్‌గా మహిళా వన్డే క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్లు నమోదు చేసిన జాబితాలో మాథ్యూస్ ఐదో స్థానంలో నిలిచింది. ఈ లిస్ట్‌లో అమేలియా కేర్ (న్యూజిలాండ్)-232 అగ్రస్థానంలో ఉంది.




## స్పోర్ట్స్

### ఆసీస్ లక్ష్యం 363




**పుదుచ్చేరి :** భారత్, ఆస్ట్రేలియా-ఏ జట్ల మధ్య జరుగుతున్న అనధికారిక తొలి టెస్టులో భారత-ఏ జట్టు ప్రత్యర్థి ఎదుట 363 పరుగుల భారీ లక్ష్యాన్ని నిలిపింది. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకున్న భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 199కే ఆలౌట్ అయింది. కెప్టెన్ దేవ్‌దత్ పడిక్కల్ (59), కుశాగ్ర (46 నాటౌట్) ఆదుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌కు వచ్చిన ఆస్ట్రేలియా-ఏ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది.

### తొలి వన్డేలో సఫారీల గెలుపు



**దర్బన్ :** దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా ఓటమితో ఆరంభించింది. దర్బన్ వేదికగా ఇరుజట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య సఫారీ జట్టు.. 67 పరుగుల తేడాతో కంగారూలను ఓడించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత ఓవర్లలో 297/8 స్కోరు చేసింది. మాథ్యూ బ్రీట్జె (112) శతకంతో రెచ్చిపోగా ఆఖర్లో మార్కో యాన్సెన్ (75) మెరుపులు మెరిపించాడు. ఛేదనలో ఆసీస్ 41.2 ఓవర్లకు 230 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (60), మాథ్యూ రెన్‌షా (44) పోరాడారు.






# ‘రాకా’.. కోసం 37 మంది.. 92 కెమెరాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘రాకా’. సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే ఈ మూవీ ప్రపంచ రికార్డు సాధించి వార్తల్లో నిలిచింది. ఏకంగా 37 మంది ఒకేసారి మోషన్ క్యాప్చర్ చేయించుకోవడం ద్వారా ‘రియల్ టైమ్ మోషన్-క్యాప్చర్’(వీశీర్ాావశీజూశ్రీవ వీశేఱశీఅ-ఝుజ్‌బతీవ‌ఎ అఱ =ఝశ్రీ-ుఱఎవ) విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ రికార్డును అధికారికంగా ధృవీకరించారు. అయితే అసలు ఏంటి ఈ రికార్డ్ అని చాలా మంది సోషల్ మీడియాకు పని చెప్తున్నారు. అదేంటో తెలుసుకుందాం..రండి..!

**ఒకేసారి 37 మంది..**

సాధారణంగా మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఒకరు లేదా కొంతమంది నటుల యాక్టింగ్‌ను రికార్డు చేసేందుకు ఉపయోగిస్తుంటారు. కానీ ‘రాకా’ కోసం ఏకంగా 37 మంది యాక్టర్స్ యాక్టింగ్‌ని ఒకే సమయంలో క్యాప్చర్ చేశారు. ఇందులో నాలుగేళ్ల చిన్నారి నుంచి 70 ఏళ్ల వ్యక్తి వరకు వివిధ వయసుల వారు కూడా ఉండడం గమనార్హం. అందరి కదలికలను ఒకరికొకరు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా ట్రాక్ చేయడం ఈ ప్రక్రియలో ప్రధాన సవాలుగా నిలిచింది.

**92 కెమెరాలతో భారీ సెటప్**

ఈ రికార్డు కోసం మేకర్స్ ఏకంగా 92 ఆప్టికల్ మోషన్ క్యాప్చర్ కెమెరాలను ఉపయోగించారట. క్యాప్చర్, కాలిబ్రేషన్, నెట్‌వర్కింగ్, సింక్రనైజేషన్‌తో పాటు రియల్ టైమ్ విజువలైజేషన్, ఫేషియల్ క్యాప్చర్ వంటి టెక్నాలజీలను కూడా ఈ సెటప్‌లో భాగం చేశారని తెలిసింది.

**మోషన్ క్యాప్చర్ అంటే?**

నిజ జీవితంలో ఒక నటుడు చేసే యాక్టింగ్‌ని టెక్నాలజీ ద్వారా రికార్డు చేసి, వాటిని డిజిటల్ లేదా జ+× క్యారెక్టర్‌కు అందించడమే మోషన్ క్యాప్చర్. ‘రాకా’లో మాత్రం ఒకరిద్దరి కదలికలు కాకుండా 37 మంది యాక్టింగ్‌ని ఒకేసారి రికార్డు చేశారు. ఈ స్థాయిలో మోషన్ క్యాప్చర్ చేయడానికి ప్రత్యేకమైన పైప్‌లైన్, వర్క్‌ఫ్లోను చిత్రబృందం సిద్ధం చేసింది. ఇందుకోసం అవసరమైన ప్రత్యేక పరికరాలను లాస్ ఏంజెల్స్ నుంచి తీసుకొచ్చి సొంత మోషన్ క్యాప్చర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు దర్శకుడు అట్లీ వెల్లడించారు.

**బన్నీ, అట్లీ చేతికి గిన్నిస్ సర్టిఫికెట్**

ఈ రికార్డుకు సంబంధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అల్లు అర్జున్, అట్లీ అందుకున్నారు. సినిమా విడుదలకు ముందే ఇలాంటి అరుదైన ఘనత సాధించడం ‘రాకా’పై అంచనాలను మరింత పెంచింది. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్‌తో పాటు దీపికా పదుకొణె కీలక పాత్రలో కనిపించనుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కుతున్న ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్.

# 64 ఏళ్ల వయసులోనూ అదిరిపోయే స్టంట్స్..

## అర్జున్ సర్జా ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదేనా?



దక్షిణాది సినీ పరిశ్రమలో ‘యాక్షన్ కింగ్’గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ సర్జా ఇప్పటికీ తన ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆశ్చర్యపరుస్తూనే ఉన్నారు. 64 ఏళ్ల వయసులోనూ యువకుడిలా కఠినమైన యాక్షన్ విన్యాసాలు చేయగల ఆయన సామర్థ్యానికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.తాజాగా వైరల్ అవుతున్న వీడియోలో అర్జున్ సర్జా ఎంతో సులభంగా గాల్లోకి కాలు ఎత్తి, కరాటే విన్యాసంతో బాటిల్ మూతను ఎగరగొట్టారు. ఈ స్టంట్‌లో ఆయన చూపించిన వేగం, శరీర సౌష్టవం, కాళ్ల ఫ్లెక్సిబిలిటీ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వయసు 64కు చేరినా ఆయనలోని చురుకుదనం ఏమాత్రం తగ్గలేదంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అర్జున్ సర్జా ఫిట్‌నెస్‌కు ప్రధాన కారణాల్లో మార్షల్ ఆర్ట్స్ సాధన ఒకటిగా చెప్పొచ్చు. చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తి పెంచుకున్న ఆయన.. ఇప్పటికీ కరాటే, కిక్ బాక్సింగ్ వంటి శిక్షణను కొనసాగిస్తున్నట్లు గతంలో పలుమార్లు వెల్లడించారు. శరీరాన్ని చురుకుగా ఉంచేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు యోగా, స్ట్రెచింగ్ వంటి సాధనలకు కూడా ప్రాధాన్యత ఇస్తారని సమాచారం. కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమతుల్యమైన ఆహారపు అలవాట్లు కూడా తన ఫిట్‌నెస్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాయని అర్జున్ సర్జా గతంలో చెప్పిన సందర్భాలున్నాయి. వయసు పెరిగే కొద్దీ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమనే విషయాన్ని ఆయన జీవనశైలి చూపిస్తోంది. అర్జున్ సర్జా సినీ ప్రస్థానం విషయానికి వస్తే.. తెలుగులో ఆయన నటించిన తొలి చిత్రంగా ‘మా పల్లెలో గోపాలుడు’ (1985) నిలిచింది. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో వరుస అవకాశాలు అందుకుంటూ దక్షిణాదిలో యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ‘జెంటిల్‌మెన్’, ‘ఒకే ఒక్కడు’, ‘హనుమాన్ జంక్షన్’, ‘ప్రసాద్’, ‘పుట్టింటికి రా చెల్లి’ వంటి సినిమాలు ఆయనకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. తమిళంలో తెరకెక్కిన పలు చిత్రాలు తెలుగులోకి అనువాదం కావడంతో ఆయనకు ఇక్కడ కూడా భారీ అభిమానగణం ఏర్పడింది. ఇప్పటివరకు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో కలిపి 160కి పైగా చిత్రాల్లో నటించిన అర్జున్.. నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ తన ప్రతిభను చాటుకున్నారు. ‘సేవగన్’తో దర్శకుడిగా మారిన ఆయన ఆ తర్వాత ‘జై హింద్’, ‘కర్ణ’, ‘ఎజుమలై’, ‘పరశురామ్’, ‘జై హింద్ 2’ వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు.



# ‘ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది’..

## ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు. ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను. జీవిస్తున్నాను అనే భావాన్ని ఆయన తన పోస్ట్‌లో వ్యక్తం చేశారు. తన కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ, పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పినవారికి, ప్రతి సందేశం ద్వారా ప్రేమను పంచుకున్నవారికి సాయి దుర్గా తేజ్ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి అభిమానుల ప్రేమ కూడా ఒక ముఖ్యమైన కారణమని చెప్పారు. తన ప్రమాదం నుంచి అందరూ ఒక విషయాన్ని నేర్చుకోవాలని సాయి దుర్గా తేజ్ సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం చిన్న నిర్ణయంలా కనిపించినా.. ప్రాణాలను కాపాడటంలో అది ఎంతో కీలకమని తన అనుభవం ద్వారా చెప్పారు.ప్రమాదం తర్వాత సాయి దుర్గా తేజ్ మళ్లీ సినిమాల్లోకి రావడం కూడా అభిమానుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు ఆయన వరుసగా సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఇక సాయి దుర్గా తేజ్ నటిస్తున్న తాజా చిత్రం ‘సంబరాల ఏటిగట్టు’. రోహిత్ కేపీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జగపతి బాబు, ఐశ్వర్య లక్ష్మి, శ్రీకాంత్, సాయి కుమార్, అనన్య నాగళ్ల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నటుడు కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెట్రివేల్ పళనిస్వామి ఛాయాగ్రహణం అందిస్తుండగా.. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. భారీ యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# ‘సిగ్మా’ ప్రీ-రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి!




టాలీవుడ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్, గ్లామరస్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ‘సిగ్మా’ తమిళనాడు సీఎం, నటుడు విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కాగా, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-రిలీజ్ వేడుక రేపు హైదరాబాద్‌లోని ప్రఖ్యాత పార్క్ హయత్ వేదికగా వైభవంగా జరగనుంది. ఈ ఈవెంట్‌కు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. స్టార్ డైరెక్టర్‌గా మారుతున్న జేసన్ సంజయ్ మొదటి సినిమా వేడుకకు మెగాస్టార్ గెస్ట్‌గా వస్తుండటంతో ఈ ఈవెంట్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రూ. 500 కోట్ల నేపథ్యంతో సాగే క్రైమ్, గ్యాంబ్లింగ్ మరియు మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ (వీవ్ష్ట్రతీఱ =వశ్రీఝుంవ) విడుదల చేస్తోంది. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967